# ..రంభ ...... గంగ

**- - నోరి రాధిక**

'అయితే ఇంక ఈ సంబంధం కూడా పోయినట్లే అన్నమాట' అనుకుంటూ నిరుత్సాహంగా సోఫాలో కూలబడింది పావని.

ఆఫీసు నుండి ఇంటికి వచ్చిన ప్రసాదరావుకి హాల్లో ఒంటరిగా టివి చూస్తూ పావని, స్టడీ రూంలో కంప్యూటర్ దగ్గర ఏదో పని చేసుకుంటూ సితార కనిపించారు. "ఇవాళ ఈ సమయంలో తార ఇంట్లో వుందే! ఇవాళ ఏమీ dating schedule లేదా ఏమిటి?" అన్నాడు హాస్యంగా పావనితో. ఈమధ్య చాలా వారాలుగా శుక్రవారం సాయంత్రం అయ్యేసరికి సితార ఇంట్లో వుండటం లేదు. అవాళ రొటీన్ తప్పటం అతనికి ఆశ్చర్యంగా వుంది.

"ఇంక నేను రాఘవ్ ని కలవను నాన్నా! అతనికీ, నాకూ కుదిరేట్లుగా లేదు" హాల్లోకి వస్తూ అంది సితార.

"అదేం? సడన్ గా ఏమైంది?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు ప్రసాదరావు.

"ఏమైందా? మీ గారాలపట్టికి వున్నట్లుండి ఏదో brain wave వచ్చి 'ఒకవేళ మీవాళ్ళు వద్దన్నా కూడా నన్నే చేసుకుంటావా?' అని అడిగిందట. దానికేమో అతను 'ఈ ప్రపంచం అంతా వద్దన్నా కూడా, అందరికీ ఎదురు తిరిగన్నా సరే, నిన్నే చేసుకుంటాను, నువ్వే నాకు సర్వస్వమూనూ' అంటూ వుత్సాహం వురకలు వేస్తూ ఏమీ అనలేదట. మౌనంగా వూరుకున్నాడట. అది మీ అమ్మాయికి నచ్చలేదు" సితార ప్రసాదరావుకి సమాధానం చెప్పేలోపే కోపంగా అనేసింది పావని. ఇలాంటి అర్ధం పర్ధం లేని కారణాలు చెప్పి మంచి సంబంధాలన్నిటినీ చేజేతులా పోగొట్టుకుంటున్నందుకు సితార మీద ఆమెకి గొంతుదాకా కోపంగా వుంది. ప్రసాదరావుకి ఒక్కక్షణం పాటు ఇదంతా నిజమో లేక పావని తమాషాకి అంటోందో తెలియక తికమకగా అనిపించింది. ప్రశ్నార్ధకంగా కూతురి వైపు చూసాడు. "అమ్మ అనవసరంగా disappoint అవుతోంది. పిరికివాళ్ళని, మొహమాటస్తులనీ చేసుకుని తర్వాత బాధపడేకంటే ఇప్పుడే తెంపేసుకోవటం అన్నివిధాలా అందరికీ మంచిది" అంది సితార.

'దీంట్లో అమ్మ ఇంతగా బాధ పడటానికి ఏముంది? major issues నచ్చనపుడు మరి ఎలా సరిపెట్టుకుంటాం?' అనుకుంది మనసులో.

"ఏమిటే పిరికితనం? నీ తలతిక్క ప్రశ్నలన్నిటికీ ఇంక జవాబులు చెప్పటమేనా అతని పని? అడగటానికి నీకు బుర్ర లేకపోయినా మర్యాదస్తుడు కాబట్టి నీ idiotic ప్రశ్నలని ignore చేసి వూరుకున్నాడు. సహనవంతుడు కాబట్టి కోపాన్ని, చికాకుని పైకి వ్యక్తం చేయకుండా మౌనం వహించాడు. ఇది నీకు పిరికితనంలా అనిపిస్తోందా? అసలు నువ్వేం ఆశిస్తున్నావు అతని దగ్గరనుంచి? నాకు తల్లితండ్రులు లేకపోయినా ఫరవాలేదు, నువ్వొక్కదానివి వుంటే మాత్రం చాలు అని ఎగిరి గంతేసి చెప్పాలా? తారా! నీకు తెలుసో లేదో, మంచి కొడుకు కాలేని మగవాడు మంచి మొగుడు కూడా కాలేడు. తల్లితండ్రులనీ, తోడబుట్టినవారినీ ప్రేమించలేని మగవాడు రేపు పెళ్ళయిన తర్వాత భార్యాబిడ్డలని మాత్రం ఏమాత్రం ప్రేమించగలడు? Family values మొదటగా ఇంట్లోంచే, తల్లితండ్రుల దగ్గరనుండే మొదలవుతాయి. అది గుర్తు పెట్టుకో. అయినా అత్తమామలు లేకపోయినా ఫరవాలేదు, మొగుడొక్కడూ నావాడయితే చాలు అని ఇంతగా అనుకునేదానివి, మరి అందరూ వున్న సంబంధం కావాలి, ఒక్కడే సంతానమైతే వద్దు, తోడబుట్టినవారుకూడా వుండాలి అని అడిగావు ఎందుకు? పొట్లపాదుకి పొరుగు గిట్టదు అన్నట్లుగా అమ్మ, నాన్న, అన్న, చెల్లి ఎవరూ లేని బికారిని చూడమని ధైర్యంగా అడిగేయచ్చుగా?" కోపంగా, ఆవేశంగా అంది పావని. కక్షగా సితారని ఇంకా ఏదేదో అని తిట్టేయాలన్నంత వుక్రోషంగా వుంది. బలవంతాన తనని తాను అదుపులో పెట్టుకోవటానికి ప్రయత్నిస్తోంది.

పావని ఇలా ఆవేశపడటానికి కారణం వుంది. ఏమయిందంటే ఆమధ్య ఎవరో ఒక సంబంధం చెప్పారు. కుర్రవాడు మంచివాడు, బాగా చదువుకున్నవాడు, రూపసి, ఏదో కంపెనీకి Director గా పని చేస్తున్నాడు, మంచి కుటుంబం, అన్నీ బాగున్నాయి కదా అనుకుంటే, అతను ఒక్కడే కొడుకు, తోడపుట్టినవాళ్ళు ఎవరూ లేని only sons నాకు వద్దు అంది సితార. అన్నీ మనం కోరుకున్నట్లుగా దొరకవు, ఇది మరీ అంత సరిపెట్టుకోలేని లోపం ఏమీ కాదు అని ఎంత నచ్చచెప్పినా సితార వద్దంటే వద్దు అని మొండి పట్టు పట్టడంతో పావని ప్రసాదరావులు ఏమీ చెప్పలేకపోయారు. 'పోనీలే, అందరూ వున్న కుటుంబంలోకి వెళ్ళాలని అనుకుంటోంది, అలా కోరుకోవటం కూడా మంచిదే కదా! అదీగాక అందరూ వుంటే దానికి అండదండగా కూడా వుంటుంది' అనుకుని సరిపెట్టుకున్నారు. కానీ అలా అనటంలో సితార వుద్దేశం పూర్తిగా వేరుగా వుంది. ఒక్కడే కొడుకైతే ఆ తల్లితండ్రుల ఆశలన్నీ వాళ్ళమీదే వుంటాయనీ, భవిష్యత్తులో వారి మంచిచెడ్డల బాధ్యతలన్నీ obligations గా మారే అవకాశం వుందని ఆమె భయం. ఆమెకే మాత్రమూ ఇలాంటి family pressures లో ఇరుక్కోవటం ఇష్టం లేదు. అందుకే అలా అంది. అలా ఆ సంబంధం పోయింది. ఇప్పుడేమో ఇంకేదో వింత కారణం చెప్పి ఈ సంబంధం వద్దంటోంది. ఆలోచిస్తుంటే చాలా నిస్పృహగా వుంది పావనికి.

ఆమెకి ఇదివరకు సితార వద్దన్న సంబంధాల వివరాలన్నీ ఒక్కటొక్కటిగా గుర్తుకొస్తున్నాయి. ఒకసారి తెలిసినవారెవరో వాళ్ళ కజిన్ ఒక అబ్బాయి హార్వర్డ్ లో పి హెచ్ డి చేస్తున్నాడు, మంచి కుర్రవాడు, మంచి కుటుంబం అని చెప్పారు. వివరాలు అన్నీ బాగున్నాయికదా అని అనుకుంటే ఆ అబ్బాయి Ph.D. Astronomy లో చేస్తున్నాడని తెలిసి సితార వద్దు అంది. పైగా "నాన్నా! Astronomy లో Ph.D. అట. ఇంక రేపటినుండీ ఆ చుక్కల్లోనే ఇల్లు అంటాడేమో!" అంటూ వాళ్ళ నాన్నతో హాస్యమాడుతూ పగలబడి నవ్వింది. సితార అన్నతీరుకి ప్రసాదరావుకి కూడా నవ్వు ఆగలేదు. పావనికి వాళ్ళిద్దరి నవ్వు,

వేళాకోళం చూస్తుంటే కోపం ముంచుకొచ్చింది. " Astronomy అంటే మీ ఇద్దరికీ ఏదో అల్లాటప్పా చదువులాగా అనిపిస్తోంది కాబోలు. చాలా math oriented గా వుంటుంది తెలుసా? తెలిసీ తెలియని మిడిమిడి తెలివితో ఎదుటివారిని చూసి అలా వేళాకోళం చేయటం గొప్పేమీ కాదు. ఏమండీ! దానికేదో తెలియదు అనుకుంటే మీరు కుడా దానితో సమానంగా ఆ నవ్వేమిటండీ? దానికి బుద్ధి చెప్పాల్సినది పోయి మీరు కూడా దానితో చేతులు కలుపుతారా?" అంటూ కోపంగా అరిచింది మొగుడిమీద. ప్రసాదరావు పావని కోపాన్నీ, చికాకునీ గ్రహించాడు.

"OK OK తారా! Let us get serious. Astronomy అంటే....." అంటూ ఇంకా ఏదో అనేలోపే "నాకు తెలుసులే నాన్నా! నాకేమీ interest లేదు ఆ subject లో, ఆ career లో. ఇలా మొదట్లోనే interest లలో తేడాలు వచ్చినపుడు ఇంక ముందుకి వెళ్ళటంలో అర్థం ఏముంటుంది?" అంటూ అక్కడి నుండి లేచి వెళ్ళిపోయింది సితార. ప్రసాదరావు, పావనిలు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు ఏం చెయ్యాలో తెలియక.

ఒకసారి ఎవరింట్లోనో ఏదో పార్టీలో ఒకబ్బాయిని చూపించారు సితారకి. Wall street లో ఏదో కంపెనీకి vice-president గా పని చేస్తున్నాడు అతను. దర్జాగా, బాగా బారుగా, చూడటానికి చాలా బాగున్నాడు. అయినా నాకు నచ్చలేదంది సితార. ఎందుకని అడిగితే ముందు కారణం చెప్పలేదు, తర్వాత "వాళ్ళ father, brother ని చూసాను, వాళ్ళకి బాగా బట్టతల, ఈ అబ్బాయికి కూడా నుదుటిమీద జుట్టు ఇప్పుడే చాలా receded గా వుంది, ఇంకో రెండేళ్ళలో ఇతనికి కూడా ఖచ్చితంగా బట్టతల వచ్చేస్తుంది, జుట్టు లేనివాడు నాకొద్దు" అని మెల్లిగా అంది. వింటున్న పావనికి కోపం ముంచుకొచ్చేసింది. 'తారా! ఇంత అతితెలివి పనికి రాదు. భవిష్యత్తులో అతనికి బట్టతలే వస్తుందో, ఇంక వేరే ఏదన్నా వస్తుందో నీకు తెలియదు. తెలియనివాటిని వూహించుకుని ఇప్పుడు వున్నవాటిని వద్దనుకునే అవివేకిని నిన్నే చూస్తున్నాను" అంది కోపంగా. 'బంగారంలాంటి పిల్లాడు, ఇది వంక పెట్టనివాళ్ళు అసలు ఈ భూప్రపంచంలో ఎవరైనా వుంటారా' అనుకుని చికాకుపడింది. బెంగ కూడా పడింది.

"అమ్మా! జుట్టు తెల్లబడితే రంగు వేసుకోవచ్చు. కానీ అసలు జుట్టే లేకపోతే ఎలాగ? ఇంత చిన్న వయసు నుండీ విగ్గులమీద ఆధారపడాలా?" అంటూ పావని కంటే ఎక్కువ చికాకు ప్రదర్శించింది సితార. అలా ఆ సంబంధం పోయింది.

ఇంకోసారి ఇంకో సంబంధం గురించి ఎవరో చెప్పారు. అబ్బాయి engineering లో పి హెచ్ డి చేసి Austin, Texas లో యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడు. కానీ సితార NewYork లో తన వుద్యోగం వదిలేసి Texas కి మారనంది. "తారా! ఇంక ఇలా geographical restrictions కూడా పెట్టుకుంటే ఇంక నీకు పెళ్ళెలా అవుతుందనుకుంటున్నావు?" అని పావని విసుక్కుంటే "అమ్మా! ఎప్పటినుండో పని చేస్తున్న ఇంత మంచి కంపెనీ, ఇంత పెద్ద పొజిషన్ వదులుకుని ఇంకో స్టేట్ కి వెళ్ళమంటావా? పోనీ అదికూడా ఏ Los Angeles లాంటి పెద్ద సిటీ కూడా కాదు. Austin లాంటి ఒక మారుమూల చిన్న వూళ్ళో నా Fashion designing కి ఏం future వుంటుంది? ఇన్నేళ్ళు చదువుకుని, జాబ్ చేస్తూ, మంచి career ని తయారుచేసుకున్న తర్వాత ఏదో పల్లెటూరికి అదంతా వదిలేసి మారిపోతే ఇంక ఆ career అంతా పోయినట్లే కదా! ఇన్నేళ్ళ చదువు, కష్టం వ్యర్థం అయినట్లే కదా!" అంటూ ఎదురు ప్రశ్న వేసింది సితార.

"తారా! పెద్ద చదువులు చదివిన వాళ్ళు అనేక రకాలైన careers లో వుంటారు. అందరూ NewYork లోనే, లేక ఆ చుట్టుపక్కల్లోనే వుండాలంటే ఎలా? ఇలా నువ్వు ఇన్ని రకాలైన restrictions పెట్టుకుంటే ఇంక నీకు పెళ్ళి కావటం చాలా కష్టం. బాగా ఆలోచించుకో. నీ choice చాలా restricted అయిపోతోంది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుని ఏమీ లాభం లేదు" విసుగ్గా అంది పావని. తను ఎంత వద్దు అంటున్నా వినకుండా 'దానికి దేంట్లో interest వుంటే అదే చదవనీ. అప్పుడే రాణించటానికి అవకాశం వుంటుంది' అంటూ భర్త సితారని fashion designing లో చేరటానికి సరే అనటం గుర్తొచ్చి మొగుడిమీద తెగ కోపం వచ్చింది పావనికి. 'అంతా అయిపోయిన తర్వాత ఇంక ఇప్పుడు ఏమనుకొని ఏమి లాభం' అనుకుంటూ నిట్టూర్చింది.

ఇంకొకసారి అయితే ఒక అబ్బాయితో మాట్లాడటం మొదలుపెట్టిన మూడోరోజే వద్దనేసింది సితార. ఎందుకు అని అడిగితే "తిక్క ప్రశ్నలన్నీ వేస్తున్నాడమ్మా! నీ fashion designing team లో ఎంతమంది మగవాళ్ళు వున్నారు? మీరందరూ తరుచుగా out of town meeting లకీ వాటికీ వెళుతూ వుంటారా? ఇప్పుడు male models చాలా popular అవుతున్నారు. నీకు అలాంటివారు ఎంతమంది తెలుసు? అంటూ డబ్బా వాగుడంతా వాగాడు. ఇలాంటి అనుమానం పక్షి నాకస్సలు వద్దు" అంటూ సితార తెగ చికాకు పడింది. "నిజంగా అనుమానం నైజమే అయితే వద్దులే. కానీ అతని అసలు వుద్దేశం ఏమిటో పూర్తిగా తెలియకుండా, నువ్వే ఏదో ఊహించుకుని అతన్ని పొరపాటుగా అపార్థం చేసుకుంటున్నావేమో! కొంచెం నిదానంగా......." అంటూ పావని ఏదో అనబోతే సితార తల్లి చెప్పేది పూర్తి చేయనీయకుండా మధ్యలోనే ఆపేసింది. "పొరపాటు, అపార్థం ఏమిటమ్మా అతని అనుమాన బుద్ధి అంత స్పష్టంగా తెలుస్తూంటే? పెళ్ళన్నా మానేస్తాను కానీ ఇలాంటి sick మనిషిని మాత్రం చచ్చినా చేసుకోను" అంటూ అక్కడినుండి లేచి వెళ్ళిపోయింది సితార.

ఇంకొక సంబంధం ఏమో అంతా బాగుందని అనుకున్నారు. ఆ అబ్బాయి, సితార చాలా రోజులు courtship కూడా చేసారు. చివరికి ఒకరోజు ఆ అబ్బాయితో నాకు కుదరదని చెప్పేసింది సితార. ఎందుకంటే పెళ్ళయిన తర్వాత కూడా ఇంకా dance చేస్తావా? అని ఆశ్చర్యంగా అడిగాడట. అంటే పెళ్ళయిన తర్వాత dance continue చేయటం అతనికిష్టం లేదన్నమాట. ఇది సితారకి నచ్చలేదు. dance continue చేయటం, మానటం తన ఇష్టం కానీ, వద్దు అనీ, చేయరాదనీ ఆంక్షలు పెట్టే మొగుడు నాకు వద్దంది. తనెంతో ఇష్టంగా ఇన్నేళ్ళు నేర్చుకుని, అనేక శ్రమ, ప్రయాసలకోర్చి, practice చేసి ప్రదర్శనలిస్తున్న తన నాట్యాన్ని కేవలం వివాహం కోసం వదులుకోలేను, అసలు అయినా నా

ఇష్టాఇష్టాలను గౌరవించలేని వ్యక్తి నాకొద్దు అంది. పావని ప్రసాదరావులకి ఏమి అనాలో తోచలేదు.

issue నే అంటావు. ఇలా వచ్చిన సంబంధాలన్నిటినీ వంకలు వెదికి వద్దు అంటూంటే ఇంక అసలు నీకు ఎవరు నచ్చుతారు? ఈ జన్మలో నీకు పెళ్ళవుతుందా?" అని పావని దిగులుగా అంటే, "అవకపోయినా ఫరవాలేదు. పూర్తిగా నచ్చనివాడిని మాత్రం చచ్చినా చేసుకోను" నిర్లక్ష్యంగా అనేది సితార.

"అదే, అలా పూర్తిగా నచ్చినవాడంటూ అసలు ఎవరైనా వుంటారా అని అనుమానం వస్తోంది. పోనీ ఇండియాలో బోలెడన్ని మంచి సంబంధాలు వుంటాయి అంటే నువ్వేమో వద్దంటావు. అక్కడివారితో అన్ని విషయాలలోనూ తేడాలే, ఎడ్జస్ట్ అవటం ఇద్దరికీ కష్టమే, వద్దు అంటావు. తారా! ఒక్క విషయం గుర్తు పెట్టుకో. ఈ ప్రపంచంలో perfect మనిషంటూ ఎవరూ వుండరు. ప్రతీవారిలోనూ ఏదో ఒక లోపం వుంటుంది. ఆమాటకొస్తే నీలో లేవా లోపాలు? ఏదో ఒక వంక వున్నదని అందరినీ ఇలా వద్దంటే చివరికింక నీకు ఎవ్వరూ మిగలరు. ఏదో ఒక విషయంలో సరిపెట్టుకోకుండా ఏ సంబంధమూ కుదరదు. నువ్వు ఇలా అర్ధం పర్ధం లేని కారణాలకి ఆలస్యం చేసినకొద్దీ, ఆతర్వాత నువ్వు ఇప్పుడు గాఢంగా వద్దు అనుకున్నవాటినే చాలా painful గా సరిపెట్టుకుని ఒప్పుకోవాల్సిన అవకాశం చాలా వుంటుంది. అప్పుడు నువ్వు సరిపెట్టుకున్నా అవతలివాళ్ళు నిన్ను వద్దనే ప్రమాదం రావచ్చు. అందుకని పెద్దవాళ్ళం చెపుతున్నాం, మా మాట విను" అని పావని లేని సహనాన్ని తెచ్చి పెట్టుకుని నచ్చచెప్పటానికి ప్రయత్నించేది. "అసలు

"ప్రతీదానికీ ఏదో ఒక వంక పెడతావు. ప్రతీ వంకా ఒక major

ఇంత హిరణ్యాక్ష వరాలు కోరేవారు, ఇన్ని specifications వున్నవారు వారికివారే చూసుకోవాలి అబ్బాయిలను. అమ్మా నాన్న చెప్పినవాళ్ళు నచ్చనప్పుడు వాళ్ళ స్వంత selection లో ఇష్టమైనవారు దొరకచ్చేమో కదా!" అంటూ పావని విసుక్కుంటూ వుంటే సితార ఏమీ అనకుండా అక్కడినుండి లేచి వెళ్ళిపోయేది. ఆమెకి కూడా మొదట్లో తనకి నచ్చినవాడిని తనే వెతుక్కోవాలని వుండేది. కానీ ఇలా వారికి వారే ఎన్నిక చేసుకుని, courtship చేసి పెళ్ళి చేసుకున్నవారు ఆతర్వాత కలతలు, కొట్లాటలతో విడిపోయిన తన స్నేహితులని చూసి భయపడింది. కొంతమంది అమ్మాయిలు అమెరికన్ అబ్బాయిలను కూడా చేసుకున్నారు. మొదట్లో ఆ అబ్బాయిలు Indian culture అంటే చాలా ఇష్టం, fascination చూపించేవారు. కానీ రానురాను అన్ని విషయాలలోనూ తేడాలు మరీ ఎక్కువై, ఇద్దరికీ ఏ విషయంలోనూ పొసగక, పోట్లాటలు మరీ ఎక్కువై విడిపోయిన స్నేహితులు చాలామంది వున్నారు. ఇవన్నీ చూసి సితార నిజంగా చాలా భయపడింది. కానీ అమ్మనాన్న పరిచయం చేసిన అబ్బాయిలకు చదువు, ఉద్యోగం, సంపాదన, family background అన్నీ బాగానే వుంటున్నాయి కానీ, ఏమిటో, వారి స్వభావాలే తనకి నచ్చటంలేదు అనుకొని బాధపడుతోంది సితార. పావని కూడా చాలా దిగులు పడుతోంది కూతురి పెళ్ళి గురించి. ఆలస్యం అయిన కొద్దీ ఆందోళన కూడా ఎక్కువ అవుతోంది ఆమెకి.

**(మిగిలిన కథ వచ్చే తెలుగు జ్యోతిలో)**